31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 09 మే 2026 | పేజీలు : 8

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-రైతులకు ఇబ్బందులకు కలగకుండా చర్యలు చేపట్టాలి**
**-బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 8 :** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులకు కలగకుండా చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ మార్కెట్లో అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్నను రైతులు, స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (ఆకాల వర్షాలతో మొక్కజొన్న తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గోదాంలు అందుబాటులో లేకపోవడంతోనే మొక్కజొన్న తడిసిందన్నారు. మూడు గోదాంలు ఖాళీగా ఉన్నా యని అందులో ఒక్క గోదాంను కేటాయించక పోవడంతో దారుణమన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. అనంతరం మార్క్ ఫెడ్ ఎండితో ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యలను పరిష్కరించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, లారీలు వచ్చేలా చూడాలన్నారు.

### మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ

# పారదర్శకంగా నిర్వహించాలి

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 8 :** మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్ బజార్లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు విధానం, తేమ శాతం పరీక్షలు, తూకం ప్రక్రియ, నిల్వలు, రవాణా తదితర అంశాల పై అధికారులు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకువచ్చే మొక్కజొన్న కు సరైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు సమయానికి చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రకృతి రైతులపై కన్నెర్ర చేస్తే ప్రజా ప్రభుత్వం కడుపులో పెట్టుకుని భరోసా కల్పిస్తుందన్నారు. వర్షం ఏ సమయంలో వస్తుందో చెప్పలేని పరిస్థితి ఉన్నందున రైతులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అకాల వర్షాల పట్ల రైతుల కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో అందరికి అందుబాటులో ఉంటానని ఏవైనా సమస్యలుంటే వెంటనే దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర -2లో

### రాష్ట్రం జిల్లా మండలం గ్రామం

# సుభిక్షంగా ఉండాలి



- మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటి రామారావు
- సీఎం అని పెద్ద ఎత్తున నినాదాలు చేసిన చిన్నారులు
- వెంకటేశ్వర స్వామి ప్రాతఃకాల పూజ నారాయణ హోమంలో పాల్గొన్న కేటీఆర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 08 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రాంతాః కాల పూజ -2లో

## సిరిసిల్ల ఎస్‌బి డిఎస్పీగా వెంకటేశ్వర్లు



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల మే 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా గాండ్ల వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బిగితేను మర్యాద పూర్వకంగా కలవగా ఎస్పీ ఆయన ను అభినందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలానికి చెందిన వెంకటేశ్వర్లు 1996 బ్యాచ్ కు చెందినవారు కాగా 1999లో వరంగల్ జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా తొలి పోలిస్టింగ్ తీసుకున్నారు. కోనరావుపేట, ధర్మారం, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తించగా, కరీంనగర్, జగిత్యాల ఎస్‌బిలో పనిచేశారు. 2012 లో సిఐగా పదోన్నతి పొందారు, 2024 మార్చి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు గత నెల చివరివారంలో డిఎస్పీ గా ప్రమోషన్ పొందగా. డిజిపి ఉత్తర్వుల మేరకు సిరిసిల్ల డిఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్బిఐ లోని సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశమై సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకో వాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పాస్పోర్ట్ విచారణలో పారద ర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ బి సిబ్బంది పలువురు



ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. -2లో

### వరి ధాన్యం కొనుగోళ్లు

# వేగవంతం చేయాలి

- తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 8 :** వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లాలోని జగిత్యాల మండలం చల్ గల్, మేడిపెల్లి మండలం పోరుమల్ల గ్రామంలోని వరి ధాన్య కొనుగోలు కేం ద్రాలను శుక్రవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ రవాణా ప్రక్రియ ల్లో ఎటు వంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు -2లో

## బీట్ బజార్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను నిలదీసిన రైతులు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 8 :** జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్‌లో గురువారం కురిసిన ఆకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని.శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్లు పరిశీలించారు. రైతులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను పలువురు రైతులు నిలదీశారు.రాజకీయ పలుకుబడి ఉన్న రైతుల ధాన్యమే కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్న రైతులను పూర్తిగా నిర్లక్ష్యం× చేస్తున్నారని,15 నుంచి 20రోజులుగా వస్తున్నా సంచులు కూడా ఇవ్వడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సంచులు లేవని,లారీలు రావట్లేదని మంత్రి అడ్లూరిని రైతులు ప్రశ్నించారు.

## నిరు పేద యువతి వివాహానికి సహాయం



**చురకలు విలేకరి,బీర్పూర్,మే 8 :** బీర్ పూర్ గ్రామానికి చెందిన సిరికొండ సత్తయ్య ట్రాక్టర్ డ్రైవర్ గత కొద్ది కాలం క్రితమే మరణించారు. ఇటీవల వారి కూతురికి పెళ్లి నిశ్చయించుకోగా, వారి ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక సర్పంచ్ ఎలమట్ల హరీష్ బీర్పూర్ ఎస్ఐ సబ్బని రాజుకు తెలుపగా ఎస్ఐ రాజు వెంటనే స్పందించి తన వంతు సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. మానవతా దృక్పథంతో ఇంకా ఎవరైనా దాతలు స్పందించి వారికి తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్, స్థానిక వార్డు మెంబర్ కోడిమ్యాల శ్యామల సుభాష్, వార్డు సభ్యులు మంద సుభాష్, గోపి ప్రసాద్, పూడూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాయపట్నంలో పశు వైద్య శిబిరం




**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :** ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో శుక్రవారం పశువైద్య ఆరోగ్య, పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాందేని మోగిలి ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 42 పశువులకు మరియు 72 గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, కోళ్లకు ఎండ కాలంలో వచ్చే రోగాలకు పరీక్షించి మందులు పంపిణీ చేశారు.పశు వైద్యాధికారి దుంపల వేణుగోపాల్ పశువుల ఆరోగ్య పరీక్షలు, అనారోగ్య పశువులకు చికిత్సలు, కృత్రిమ గర్భధారణ సేవలు, గర్భధారణ పరీక్షలు, సంతానోత్పత్తి చికిత్సలు, పశుగ్రాసాల సాగు, సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగం, ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించారు. ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు అవలంబిస్తున్న ఐదుగురు పశుపోషకులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వీయ గణనతో జనగణన సులభతరం

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 8 :** జనగణన 2027లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాల కులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉపగణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్ల కార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో భాగ స్వాములు కావాలని కోరుతూ నినాదా లు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని,స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని,జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.ఖచ్చితమైన జనాభా గణాంకా లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ,అభివృద్ధి పథకాల రూపకల్పన కు ఎంతో కీలకమని చెప్పారు.ప్రజలు స్వీయగణన సదుపాయాన్ని వినియో గించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశఅభివృద్ధిలో భాగస్వామ్యం లో కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు పాడారు.ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రం జిల్లా మండలం గ్రామం సుభిక్షంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** నారాయణ హోమాల కార్యక్రమాలను శ్రీ సుఖానంద నాత దీక్ష నామాంకితులు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురాం శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి.దుమాల ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీ రామారావు శుక్రవారం ఆలయాన్ని సంద ర్శించారు, ప్రాతః కాల పూజ నారాయణ హోమాల్లో పాల్గొ న్నారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీ రామారావు గ్రామస్తులను భక్తులను ఉద్దే శించి శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంక టేశ్వర స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవాన్ని గ్రామస్తులందరూ కలిసి చేస్తున్నందున ఈ రాష్ట్రం ఈ జిల్లా ఈ మండలం దుమాల గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండి సుభిష్టంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఈ సందర్భంగా దుమాల గ్రామంలో చిన్నారులు స్వయంగా కేటి రామారావును చూస్తూ సీఎం,,,, సీఎం,,,, అంటూ గొంతు చించుకొని పెద్ద ఎత్తున చిన్నారులు నినాదాలు చేశారు, ఆయన వారికి అభివాదం చేశారు ఆలయ కమిటీ ఆలయ పూజారులు ఘనస్వాగతం పలికారు, కేటీ రామారావు కు శాలువాలు కప్పి పూర్ణకుంభంతో సత్కరించారు , మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం సాయంత్రం 4:00 గంటలకు మూల మంత్ర హవనం సాయంత్రం 6:00గంటలకు దాన్యాధివాస పుష్పాదివాస ఫలాదివాసములు షోడశతత్వన్యాసంపూజాకార్యక్రమాలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్త జనానికి తీర్థ ప్రసాదములు వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో కేటి రామారావుతోపాటు మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు చీటి లక్ష్మన్ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి సర్పంచ్ సోమారపు శరవింధు ఆలయ కమిటీ చైర్మన్ బాలయ్య ఉపసర్పంచ్ పాలకవర్గం ఆలయ కమిటీ కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు,

## వరి ధాన్యం కొనుగోళ్లు...

**మొదటి పేజీ తరువాయి...** అందేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులకు తెలిపా రు. అదేవిధంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహ కులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్పలిన్లు అందుబా టులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని కాపాడాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి...** కుప్పలపై రాత్రి సమయాల్లో టార్పాలిన్ కప్పి ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, తూకం యంత్రాలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. అకాల వర్షాల వల్ల ఏర్పడిన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం తగిన విధంగా ఆరబెట్టాలని అన్నారు. టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం పేద, మధ్యతరగతి ప్రజల్లో ఆనందం

**చురకలు ప్రతినిధి కోరుట్ల మే,08 :** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి సొంతింటి కల సాకారం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు. కోరుట్ల పట్టణంలోని నక్కలగుట్ట ప్రాం తానికి చెందిన బండ్ల లక్ష్మీ గంగాధర్ ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టి శు క్రవారం నూతన గృహప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుం దని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రొసీడింగ్ పత్రాలు పొం దిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనుల ను త్వరగా ప్రారంభించాలని సూచించా రు. నిర్మాణం ఏ దశలో ఉంటే ఆ దశ కు అనుగుణంగా ప్రభుత్వ నిధులు లబ్ధి దారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంకా అర్హత ఉన్నప్పటికీ ఇల్లు రాని కుటుంబాలకు త్వరలోనే ప్రొ సీడింగ్ పత్రాలు అందజేస్తామన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం ఎందుకు...?

**-రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 8** : ధాన్యం కొనుగోళ్లలో జాప్యం ఎందుకని, రైతులకు ఇబ్బందులకు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గొల్లపల్లి మార్కెట్ కమిటీ లో ధాన్యం కొనుగోళ్లపై పరిశీలించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతులతో కలిసి జాతీయ రహదారిపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో తప్ప చేతుల్లో మాత్రం పని జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే పరిస్థితి ఏంటని రైతు బిక్కు బిక్కు మంటూ ఆవేదన తో ఉన్నారని, కల్లాల వద్ద కాంట నడవడం లేదని, లారీలు రావడం లేదని, ఒక బస్తా కి 3 కిలోలు కటింగ్ చేస్తున్నారని, క్వింటాల్ కి 8 కిలోలు కటింగ్ చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ఇంఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రైతుల వద్దకు వెళ్లి పెద్ద పెద్ద మాటాలు చెబుతున్నారని, తాము రైతుకు అండదండగా ఉంటామని చెబుతున్నారన్నారు. జిల్లా మంత్రిగా అడ్లూరికి కనీస బాధ్యత లేదా ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హామీలు ఇచ్చి ఏ హామీలు అమలు చేశారని, ఈ హామీల పేరు తో రైతులను నిండా ముంచింది నిజం కాదా అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్ననాడు ఇలా పరిస్థితి రాలేదన్నారు. రైతులతో మాట్లాడుతూ చివరి గింజ వరకు కోనుగోలు చేసాం అంటున్నారని, మొదటి గింజకే దిక్కు లేదన్నారు. తమ ప్రభుత్వం రైతును రాజుగా చేశామని, పంటలను ప్రోత్సహించామని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని గుర్తు చేశారు. ప్రస్తుత యాసంగి సీజన్లో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని, జిల్లాలో 15 రోజులుగా దాదాపు సగం వరి కోతలు పూర్తి కాగా నేటికీ ప్రభుత్వం కొనుగోలు ఎంత కొనుగోలు చేసిందో చెప్పాలన్నారు. రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పూర్తి వ్యతిరేకిస్తున్నామన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పశువైద్య మెగా శిబిరం విజయవంతం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్,మే 8** : ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు,వేసవిలో పశు వుల్లో సంరక్షణ తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించుటకై ఈ కార్యక్రమం విజయ వంతం చేసినట్లు మండల పశువైద్యాధి కారి వాలుగొండ అశ్విని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో పశువైద్య ఆరోగ్య-పశుసంపద సంతానోత్పత్తి మెగా శిబిరన్ని జరిపారు. ఈ ఆరోగ్య శిబిరన్ని గ్రామ సర్పంచ్ చిట్యాల రాజారాం ప్రారంభించగా శిబిరంలో పశువుల ఆరోగ్య పరీక్షలు,అనారోగ్య పశువులకు చికిత్సలు,కృత్రిమ గర్భధారణ సేవలు,ప రీక్షలు,సంతానోత్పత్తి చికిత్సలు,పశు గ్రాసాల సాగు,సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగంతో పాటు ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు,వేసవిలో పశు వుల్లో సంరక్షణ తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించారు.గేదెలు,ఆవులు దూడలు మరియు గొర్రెలు,మేకలు,కోళ్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందజేసి సబ్సిడీపై పశుగ్రాస జొన్న విత్తనాలను రైతులకు పంపిణి చేశారు. అనంతరం కార్యక్రమన్ని విజయవంతం చేసి ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు అవలంబిస్తున్న, పశుపోషకులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఉపసర్పంచ్ కసాడి తిరుపతి, పశువైద్య సిబ్బంది ఖాజా ఫక్రుద్దీన్, రమణయ్య,రమాదేవి, రజిని,చిరంజన్, దిలీప్, మోహన్ పశుపోషకులు పాల్గొన్నారు.

## తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని

# పరిశీలించిన కృష్ణా రావు



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మే (08)** : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డు లో తడిసిన మెక్కజోన్న దాన్యం ను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వెంటనే ధాన్యాన్ని దగ్గరున్న గోదాములకు చేర్పించాలని సంబంధిత అధికారులను మార్క్ ఫెడ్ డిఎం తో మాట్లాడి ధాన్యాన్ని పంపించే ఏర్పాట్లు చేయ్యలని, గన్ని సంచులు లేకపోవడంతో ఇప్పించాలని అధికారులను కోరారు. మార్కెట్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కొంత లారీ కొరత ఉందనీ,ధాన్యాన్ని పంపించే విధంగా ఏర్పాట్లు చేయాలని,డి యం ఎస్ రాజేందర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, కోరుట్ల ఏఎంసి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,ఇబ్రహీంపట్నం ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గంగాధర్, నూతన సర్పంచులు పోనకంటి వెంకట్, తరి రామానుజన్,ఏఎంసీ డైరెక్టర్లు బూస రాజేశ్వర్, అశోక్, గుమ్మల రమేష్, తిమ్మని రాములు, రాజారెడ్డి,భూమరెడ్డి, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కంతి ప్రమోద్, సందరెడ్డి,జగన్,శ్రీను,రమేష్,మరియు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల కష్టాలు తీర్చండి మహాప్రభో

**-గుడ్ల ఎర్రన్న స్మారకార్థ బస్ షెల్టర్ నుంచి ఆటోలు టాటా ఏసీలను తొలగించాలని వినతి**

**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 08** : ప్రయాణికుల సౌకర్యార్థం కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా వద్ద గుడ్ల ఎర్రన్న స్మారకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ప్రస్తుతం టాటా ఏసీలు ఆటోలు ఇతర వాహనాలతో నిండిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు బస్ షెల్టర్ లోపల బయట వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో ప్రయాణికులు కూర్చునే పరిస్థితి లేకుండా పోయింది మండుటెండలో వృద్ధులు మహిళలు పిల్లలు నిలబడే పరిస్థితి నెలకొంది ప్రజల సౌకర్యార్థం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన బస్ షెల్టర్ ప్రస్తుతం టాటా ఏసీలు ఆటోలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత టాటా ఏసీ ఆటో యూనియన్ సభ్యుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఎలాంటి మార్పు కనిపించ లేదని స్థానికులు పేర్కొన్నారు. వేసవి కాలంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి బస్ షెల్టర్ పరిసరాలను ఖాళీ చేయించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని శుక్రవారం స్థానికులు రహీం హబీబ్ లక్ష్మణ్ నారాయణ తదితరులు కోరారు.



# మొక్కట్రావుపేటలో పశువైద్య మెగా శిబిరం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మే 08** : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంమొక్కట్రావుపేట గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా పశువైద్య ఆరోగ్య,పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 58 పశువులు,466 గొర్రెలు, మేకలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు చేశారు. రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కోళ్లకు ఎండ కాలంలో వచ్చే రోగాలకు మందులు అందజేశారు. సబ్సిడీపై పశుగ్రాస జొన్న విత్తనాలు రైతులకు పంపిణి చేశారు. ఆధునిక పాడి యాజ మాన్య పద్ధతులు అవలంబిస్తున్న పశుపోషకులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస లక్ష్మన్,ఏఎంసి ఇంచార్జి చైర్మన్ తిరుపతి,పశువైద్యాధికారి శ్రీప్రియ,రైతులు,ప్రజా ప్రతి నిధులు,పశుపోషకులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు రెండు బర్రెల మృతి



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 08** : కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ మోటార్ వైర్లు తెగిపడి నేలపై పడటంతో విద్యుత్ షాక్‌కు గురై రెండు బర్రెలు మృతి చెందగా మరో బర్రె తీవ్రంగా గాయపడింది గ్రామానికి చెందిన దాసరి ఎర్రన్నకు చెందిన రెండు బర్రెలు శుక్రవారం ఉదయం గడ్డి మేయడానికి వెళ్లగా అక్కడ తెగిపడి ఉన్న విద్యుత్ వైరు తగిలి షాక్‌కు గురయ్యాయి అందులో ఒక బర్రె అక్కడికక్కడే మృతి చెందగా మరో బర్రె తీవ్ర గాయాలపాలైంది అదే ప్రాంతంలో దాసరి పెద్ద నర్సయ్యకు చెందిన మరో బర్రె కూడా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది దీంతో బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్ల గురించి ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# దాడుల సంస్కృతి సరికాదు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 8** : బిజెపి నాయకుల దాడుల సంస్కృతి సరికాదని కొడిమ్యాల మండల మాజీ సర్పంచుల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు అన్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పునుగోటి కృష్ణరావు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి సరికాదని, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆఫీసుపై దాడి చేయడం, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని, రాజకీయాలలో విమర్శకు ప్రతి విమర్శ చేయాలే తప్ప ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ లో బీహార్ మాదిరి రౌడీయిజంచేసి అల్లకల్లోలం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస్, అంకం రాజేశం, మల్యాల మహిపాల్, గడ్డం లక్ష్మారెడ్డి, ఆకునూరి మల్లయ్య, రాచకొండ చంద్రమోహన్, అఖిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో గొర్రెల కాపరిగా కష్టాలు పడుతున్న యువకుడు

**-రక్షించి ఇండియాకు తీసుకురావాలని సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి**




**చురకలు విలేకరి, గొల్లపల్లి,మే 8 :** సౌదీ అరేబియా రాజధాని రియాద్ కు 950 కి.మీ. దూరంలోని ఎడారిలో గొర్రెల కాపరిగా అష్టకష్టాలు పడుతున్న జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలం బట్టు బట్టం రాజ్ పల్లి (బిబి రాజ్ పల్లి) గ్రామానికి చెందిన దాసరి అరవింద్ (23) ను రక్షించి, స్వదేశానికి తెప్పించాలని, మోసం చేసిన ఎజెంట్ పై చర్యలు తీసుకోవాలని అతని తల్లి రాజవ్వ శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్ లొ సీఎం ప్రవాసీ ప్రజావాణి లో సీఎం ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి, తగిన చర్యలు తీసుకోవాలని జిఏడి ఎన్నారై విభాగం అధికారులను, జగిత్యాల ఎస్పీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, ఏసీపీ ఉమేందర్, వాలంటీర్ పద్మా. రాణి తదితరులు పాల్గొన్నారు. అరవింద్ ఫిబ్రవరి 15న ఒక ఏజెంట్ ద్వారా సౌదీ అరేబియాకు వెళ్లాడు. అక్కడ తాగునీరు, ఆ హారం, విద్యుత్, సరైన వసతి సదుపాయాలు లేక తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నాడు. ఈమేరకు ఆయన పంపిన వీడియోలు వైరల్ అయ్యాయి. యజమాని బలవంతంగా అతని వాట్సాప్, ఫేస్బుక్ ఖాతాలను తొలగించి, ఇండియా సిమ్ కార్డును కూడా లాక్కున్నాడు. రూ.90 వేలు తీసుకున్న ఎజెంట్, ప్యాకింగ్ వర్కర్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి, ఎడారిలో గొర్రెల కాపరిగా పని చేయిస్తున్నాడని ఆ వినతిపత్రంలో వివరించారు.

# పశు పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతాం**

**-జిల్లాలో అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం**

**-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 8 :** పశు పోషణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని, పశుపోషణ చేస్తున్న రైతులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెగడపల్లి మండలంలో సుమారుగా 27 వేల గొర్రెలు, మేకలు, 6వేలకు పైగా ఆవులు, గేదెలు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున పశుపోషణ చేస్తున్న పెగడపల్లి మండలం పశు పోషకుల కొరకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండలంలో పశువుల కొరకు వెటర్నరీ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పశువులకు కావలసిన మందులను అందుబాటులో ఉంచుతామని మంత్రి తెలిపారు.పశువులకు సంబంధించిన ఇన్సూరెన్స్ విషయంలో ఉన్న సమస్యను సీఎం రేవంత్రెడ్డి మాట్లాడి పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. రైతులు పశుసంపద పెంపు పై దృష్టి సారించాలని ఇందుకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# అంగన్వాడీలో గర్భిణీ, బాలింతలకు టీహెచ్ఆర్ పంపిణీ



**-చిన్నారులకు 25 రోజుల టేక్ హోమ్ రేషన్**

**జగిత్యాల ప్రతినిధి,మే 8 :** జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులోని విజయపురి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక వార్డు కౌన్సిలర్ దయాల చంద్రకళ,సీడీపీఓ జయప్రదల ఆధ్వర్యంలోఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల దృష్ట్యా చిన్నారులకు 25 రోజులకు సరిపడా టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ఆర్)తో పాటు నిత్యా వసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు,పిల్లల బరువులు,ఎత్తులు పరిశీలించి పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బాలింతలు పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం గురించి సీడీపీఓ జయప్రద వివరించారు.రక్తహీనత నివారణకు,తల్లీబిడ్డల ఆరోగ్య పరి రక్షణకు టీహెచ్ఆర్ ఎంతో ఉపయోగ పడుతుందని సీడీపీఓ జయప్రద తెలిపారు. వేసవిలో పిల్లల ఆరోగ్యం దెబ్బతినకుండా చర్యలు తీసుకున్నట్లు కౌన్సిలర్ చంద్రకళ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏసీడీపీఓ రాజశ్రీ,సూపర్వైజర్ కవితారాణి, అంగ న్వాడీ టీచర్లు అరుణ, పద్మ,ఏఎన్ఎం మాదేషి శిరీషా, ఆయాలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

# పొన్నం జన్మదిన సంబురాలు



**-జువ్వాడి భవన్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 08 :** పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడికృష్ణారావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజంపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి నాయకులు ఎతిరాజం నర్సయ్య అశోక్నజ్జు వెంకటేష్ గౌడ్ భూస రాజేశ్వర్ కృష్ణారెడ్డ సైదు గంగాధర్ పడాల లచ్చన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండలింగపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి,మెట్ పల్లి రూరల్,మే 8 :** మెట్పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ మేరకు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు బీపి, షుగర్, జ్వర పరీక్షలు చేస్తూ దానికి సంబదించిన మందులను పంపిణి చేశారు. అనారోగ్య సమస్యలు రాకుండా మనం చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాడ వాడనా తిరుగుతూ అవగాహనా కల్పించారు. ఇంట్లో బయట మురికి నీరు నిల్వ ఉండకుండా తగ్గు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనుగందుల లక్ష్మి సంజీవ్, ఉపసర్పంచ్ రాకేష్ పటేల్, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల,మే 8 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఈ స్కూటర్లు, మిలచ్ ఎనిమల్స్ కు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించగా, టూ వీలర్స్కు 47 దరఖాస్తులు, 32 త్రీ వీలర్కు 40 మంది, మిలచ్ ఎనిమల్స్ 24 మంది మొత్తం 74 మంది ఇంటర్వ్యూలకు హజరైనట్లు ఎంపిడివో స్వరూప తెలిపారు.

## శ్రీరాములపల్లిలో మెగా పశువైద్య శిబిరం



**చురకలు విలేకరి, కొడిమ్యాల,మే 8 :** కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పశువైద్య ఆరోగ్య, పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కొరండ్ల స్వప్న- నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరంలో 71 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ శిబిరంలో పశువుల ఆరోగ్య పరీక్షలు, అనారోగ్య పశువులకు చికిత్సలు, కృత్రిమ గర్భధారణ సేవలు, గర్భధారణ పరీక్షలు, సంతానోత్పత్తి చికిత్సలు, పశుగ్రాసాల సాగు, సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగం, ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించారు.సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో కొడిమ్యాల మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాకేశ్,సహాయక సిబ్బంది మహమ్మద్ అజీజ్,రాజేశం, రవి,రాజు,రాజశేఖర్ రెడ్డి, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

## వాక్ ఫర్ అడ్మిషన్స్ వినూత్న కార్యక్రమం

**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 8 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, గ్రామ పెద్దలతో కలిసి శుక్రవారం స్థానిక బస్టాండ్ నుండి అంగడి బజారు వరకు వాక్ ఫర్ అడ్మిషన్స్ అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్ విద్య కోసం ఈ విద్య సంవత్సరం నుండి కల్పిస్తున్న ఆల్పాహారం, మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలను గ్రామ ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో వాక్ ఫర్ అడ్మిషన్స్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జీవన్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు వేణు, నాంపల్లి, జైపాల్ రెడ్డి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, అనిల్ కుమార్, తిరుపతి, నరసయ్య, సుమన్, భాస్కర్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కెటిఆర్ లెక్క ఆయ్యా,,,అవ్వ,,,పేరు జెప్పి అధికారంలోకి రాలే

**-మా సంజయ్ అన్న సామాన్య కార్యకర్తగా భూత్ స్థాయి నుండి ఎదిగిన నాయకుడు**
**-గంగుల కమలాకరే మూసుకున్నాడు పాడి కౌశిక్ రెడ్డి నోరు మూసుకో**
**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 08 :** మీ కెటిఆర్ లెక్క ఆయ్యా,,,,,అవ్వ,,,,,,పేరు జెప్పి అదికారంలోకి రాలే మా సంజీయ్ అన్న సామాన్య కార్యకర్తగా భూత్ స్థాయి నుండి ఎదిగిన నాయకుడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకరే మూసుకున్నాడు పాడి కౌశిక్ రెడ్డి నీ నోరు మూసుకో అదుపులో పెట్టుకో అని ఆయన హెచ్చరించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గౌరవ బండి సంజయ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పై తీవ్రంగా మండిపడ్డారు,కౌశిక్రెడ్డి ఏ దేవాలయంకు వెళ్లిన పూజర్ల పై అకారణంగా దాడులు చేస్తున్నాడని ఆయనది మెడలు పట్టి గెంటివేసే పరిస్థితి నీది నువ్వు బండి సంజయ్ అన్నను విమర్శించే స్థాయా అని ఆయన ప్రశ్నించారు.మా ప్రియతమా నాయకుడైన బండి సంజయ్ కుమార్ జోలికి వస్తే ఊరుకునేది లేదని సంజయ్ అన్న సైగ చేస్తే బిఆర్ఎస్ పార్టీ వాళ్లు మాడి మసైపోతారని ఆయన హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ వాళ్లు చుట్టుపక్కల ఎలా తిరుగుతారో చూస్తామన్నారు,ప్రజల కోసం పనిచేసే సంజయ్ అన్నను ఎవరైనా బిఆర్ఎస్ వాళ్ళు విమర్శిస్తే తోలుతీస్తామన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లు సిరిసిల్ల ప్రాంతం లో గత పది సంవత్సరాలు పోలీస్ స్టేషన్ల సాక్షిగా అధికార దుర్వినియోగం చేశారని అనేక రకాలుగా కేసులు పెట్టారని మాయ మాటలు చెప్పి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టగా ఇంకా కేసుల విషయం లో కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని ఆయన విమర్శించారు, ప్రజలు బిఆర్ఎస్పార్టీని అధికారంలోకి రాకుండా తిరస్కరించిన మీకు బుద్ధి రాలేదని ఆయన విమర్శించారు. చట్టాన్ని గౌరవిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక రకాలుగా భూములు ఆస్తులు సంపాదించుకున్నారని తమకు బండి సంజయ్ అన్న నేర్పిన విదంగా నడుస్తూ చట్టాన్ని గౌరవిస్తున్నాం చట్ట పరిధిలో పనిచేస్తున్నామన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల లెక్క చిల్లరగా మాట్లాడం లేదని చిల్లరగా తిరగడంలేదని ఒళ్ళు దగ్గరగా పెట్టుకొని నడవాలని పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్కల వివరిస్తున్నాడని చెప్పు దెబ్బలు అవుతాడని ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కెటిఆర్ అండ దండలతో జిల్లా నాయకుడైన ఆగయ్య ఎన్నో ఆస్తులు కూడా పెట్టుకున్నారని అవన్నీ అసలు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్ కృష్ణ హరి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుగుల యాదగిరి ఎల్లారెడ్డిపేట బిజెపి పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ జిల్లా ఐటి ఇంచార్జ్ ప్రకాష్,మాలోత్ సాయి కిరణ్ నాయక్ తిరుపతి శ్రీనివాస్ రెడ్డి బోనాల సాయికుమార్ బిజెవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి భాను కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్తు సమస్యలను తీర్చండి

**-గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**
**-ఎన్పీడీసీఎల్ ఏడీ కి వినతి పత్రం సమర్పించిన సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి**



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట మే 08 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని విద్యుత్తు సమస్యలపై ఎన్పీడీసీఎల్ ఏడీ కి శు క్రవారం సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని లూస్ లైన్లు క్లియర్ చేయాలని విరిగిన,వంగిన విద్యుత్ పోల్ ల స్థానంలో నూతన పోల్లను ఏర్పాటు చేయాలని గ్రామంలో ఎక్కడెక్కడ విద్యుత్ సమస్యలు ఉన్నాయి అనే సమస్యలపై ఖచ్చితమైన సమాచారం ఇస్తూ వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఏడి మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించి సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నవి అనేది కులంకషంగా వివరించి మాకు విన్నవించడం అభినందనీయ మని తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వరుస కృష్ణహరి,పొన్నాల వెంకటేష్,పిల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

**-బెల్లంపల్లి ఏసీపి కిరణ్ కుమార్**




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 8 :** దొంగతనాల నివారణపై బెల్లంపల్లి పోలీసు సభ్యులు ప్రత్యేక దృష్టి పెడుతున్నామని బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు, ప్రైవేటు బోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు, లాడ్జిల మేనేజర్లు, యజమానులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసిపి కిరణ్ కుమార్ నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరమని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యక్తులకు లాడ్జిలలో గదులు కేటాయించేటప్పుడు ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నెంబర్లను పరిశీలించిన తర్వాతనే గదులను అద్దెకు ఇవ్వాలని సూచించారు. ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగలు ప్రధానంగా బంగారాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకులు, ప్రైవేటు గోల్డ్ లోన్ సంస్థలు, ఆభరణాల వ్యాపారులు తమ భద్రత కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఏసిపి కిరణ్ కుమార్ సూచించారు. ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఫైర్ సైరన్ లను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గన్ లైసెన్సు కలిగిన వ్యక్తులను భద్రతా సిబ్బంది గా నియమిస్తే పూర్తిస్థాయి భద్రత కల్పించవచ్చని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నేరసంఘటనలు జరిగిన తర్వాత ఫిర్యాదు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రాంతాన్ని నేర రైతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్, బెల్లంపల్లి వన్ టౌన్, మందమర్రి సిఐలు హనూక్, శ్రీనివాసరావు, పరస రమేష్, తో పాటు పలువు ఎస్సైలు, బ్యాంకుల మేనేజర్లు, ఓల్డ్ షాపు యజమానులు, లాడ్జి ల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీ టు జిఎంను కలిసిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మే 8 :** రామగుండం - 2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ని బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పరిచయ కార్యక్రమం నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం బండి వెంకటయ్యతో పాటు ఏజిఎం (పర్సనల్) అరవింద రావు , ఏజిఎం (ఐఈడి) చంద్రశేఖర్,మరియు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనగా బీసీ ఓబీసీ లైసెన్ ఆఫీసర్గా ఎన్నికైన ఫణి కుమార్ గారిని పరిచయం చేశారు.ఈ పరిచయ కార్యక్రమంలో బిసి జనరల్ సెక్రెటరీ రమేష్, ఏరియా లైజన్ ఆఫీసర్ ఫణి కుమార్, బిసి ఓబిసి ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ మరియు చిప్ప నారాయణ, మార్కండేయ, పోచయ్య,బాబు రావు,వెంకటేష్,చౌడ శ్రీనివాస్,తిరుపతి, గౌతమ్, సతీష్, శ్రీనివాస్,రవి,రాజేశం,వివేక్,సందీప్,ఉదయ్,రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.కార్మికుల సంక్షేమం మరియు ఏరియా అభివృద్ధిలో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఆలయనిర్మాణానికి విరాళం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మే 8 :** జమదగ్ని ముని సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు విరాళం అందజేశారు మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆలయానికి అడవి శ్రీరాంపూర్ గ్రామం హై స్కూల్ పూర్వ విద్యార్థులు జెడ్పిఎస్ఎస్ 1996-97 మిత్ర బృందం వారి గ్రూపు సభ్యుల సమన్వయంతో 10,016( పదివేల పదహారు రూపాయలను ఆలయ కమిటీకి అందజేశారు.పాఠశాలలో చదివిన విద్యార్థులు ఒక సమూహంగా ఏర్పడి విరాళం అందించడం అభినందనీయమని అడవి శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సత్యనారాయణ గౌడ్, సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేర్ స్వామి, నాయని సంపత్, నిమ్మతిరవీందర్, పరికిపండ్ల విద్యాసాగర్, చింతల రమేష్, గోస్కుల కుమారస్వామి, కూనూరి వెంకన్న పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా మందాటి రాము ఏకగ్రీవం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 08 :** ఎల్లారెడ్డిపేట మండల ఉప సర్పంచ్ల ఫోరం అద్యక్షులుగా మందాటి రాము యాదవ్ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఉప సర్పంచ్ లు కలిసి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులు :గణగోని ధర్మ గౌడ్,ధరావత్ లాస్య రమేష్,రమావత్ మోహన్ నాయక్,ప్రధాన కార్యదర్శి: బొడ్డు రాజు క్యాషియర్: గుర్రం విశాక్,గౌరవ సలహాదారులు:బండారపు బాల్రెడ్డి,జి మోహన్ నాయక్,కార్యవర్గ సభ్యులు:కొర్రీ అనిల్ కుమార్,గొట్టే శ్రీకాంత్,గోపన్న గారి కొమురయ్య,మందాటి బాబు,మునిగే రేణుక దేవేంధర్ జెల్లా ప్రశాంత్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తనను ఉపసర్పంచల పోరం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపసర్పంచ్లందరికీ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మందాటి రాము కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు మత్స్య శాఖ సేవలను వినియోగించుకోవాలి

**-బెల్లంపల్లి ఏ డి ఏ రాజ నరేందర్**





**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 8 :** రైతులు మత్స్యశాఖ సేవలను వినియోగించుకోవాలని బెల్లంపల్లి వ్యవసాయ శాఖ ఏడిఏ రాజ నరేందర్ సూచించారు. శుక్రవారం రైతు వారోత్సవాల్లో భాగంగా కన్నాల రైతు వేదికలో మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పలుసూచనలు చేశారు. మత్స్యశాఖలో వ్యక్తిగత చేపల చెరువుల ను నిర్మించుకునేందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ 7 లక్షల వరకు సబ్సిడీ సౌకర్యం ఉందని తెలిపారు. బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మిత్రమా చేపల సాగు విధానం వల్ల ఏకకాలంలో మూడు భిన్నజాతులైన చేపలను ఒకే చెరువులో పెంచుకోవచ్చని తెలిపారు. తద్వారా పూర్తి వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని చేపలలో మంచి దిగుబడలను పొందవచ్చని రైతులకు సూచించారు. మత్స్యశాఖ ఫీల్డ్ మెన్ రాజేష్ చేపల పెంపకంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపలకు సోకే వివిధ రకాల వ్యాధుల గురించి వివరించారు. చేపల పెంపకంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ నాతరి రాజమ్మ, బెల్లంపల్లి హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, బెల్లంపల్లి ఈవో తిరుపతి, గురజాల ఏఈవో కె.శ్రీనివాస్, తాండూర్ ఏఈఓలు శంకర్, వెంకటేష్ పాటు రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం

**-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**-లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 8 :** పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం కల్పిస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలోని నెన్నల్, బెల్లంపల్లి, తాండూర్ మండలాల్లోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. నెన్నల్ మండలానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు రూ 53,06,148 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వినో ద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు దావస్వాతి, బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్, మంచిర్యాల జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మన హరీష్ గౌడ్, నెన్నెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్, తహసిల్దార్ శ్రీనివాస్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రాజన్న, మైలారం సర్పంచ్ గురునాథం సుమలత ప్రేమ్ సాగర్ గౌడ్, గుండ్ల సోమారం, చిన్న వెంకటాపూర్ సర్పంచులు తింగరి తిరుపతి, జలంపల్లి భాస్కర్, మైలారం, నెన్నల్ పార్టీ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురునాథం మల్లా గౌడ్, తాండూర్ తహసిల్దార్ జ్యోష్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, తాండూర్ సర్పంచ్ సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, అచులాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, తాండూర్ ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ భూమయ్య, నాయకులు రామకృష్ణ, కోరల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులలో అసమానతలను తొలగించండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి, కరీంనగర్, మే, 08 :** సిటీఓ పునర్వ్యవస్థీకరణతో మల్టీ జోన్-1 ఉద్యోగులకు తీవ్ర అన్యాయం పదోన్నతుల్లో అసమానతలు తొలగించాలని తెలంగాణ ప్రభుత్వానికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వినతి సమర్పించారు. తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో సిటీఓ పోస్టును బహుళ జోనల్ కేడర్‌గా పునర్వ్యవస్థీకరించడం వల్ల మల్టీ జోన్-1ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మరియు వాణిజ్య పన్నుల కమిషనర్‌కు సమగ్ర వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. జి.ఓ.ఎం.ఎస్. నెం.209, తేదీ 04-08-2021 ద్వారా సిటీఓ పోస్టును మల్టీ జోనల్ కేడర్‌గా మార్చడం వల్ల పదోన్నతులలో తీవ్ర అసమానతలు నెలకొన్నాయని పేర్కొన్నారు. మల్టీ జోన్-1లో 39 పోస్టులు మాత్రమే ఉండగా, మల్టీ జోన్-2లో 114 పోస్టులు ఉన్నాయని, అయితే గత నాలుగేళ్లలో మల్టీ జోన్-2 నుండి 18మంది సిటీఓలుగా పదోన్నతి పొందగా, మల్టీ జోన్-1నుండి కేవలం నలుగురికే అవకాశం లభించిందని తెలిపారు. దీని వలన ఉద్యోగుల మధ్య 1:5 నిష్పత్తిలో తీవ్ర అసమానత ఏర్పడిందని విమర్శించారు. గతంలో సిటీఓ పోస్టు రాష్ట్ర కేడర్‌లో ఉండటం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన డీసీటీఓలకు సమాన అవకాశాలు ఉండేవని, కానీ మల్టీ జోనల్ వ్యవస్థ అమలుతో ఆ సమానత్వం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా సీనియర్ అధికారులు మల్టీ జోన్-2ను ఎంపిక చేసుకోవడంతో, మల్టీ జోన్-1లోని అధికారులు సీనియారిటీ జాబితాలో వెనుకబడిపోయారని తెలిపారు. ఫలితంగా గత నాలుగేళ్లలో మల్టీ జోన్-1 నుంచి ఒక్క సిటీఓ కూడా అసిస్టెంట్ కమిషనర్ లేదా డిప్యూటీ కమిషనర్ స్థాయికి పదోన్నతి పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సీసీటీ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న డీసీటీఓ పోస్టులు అధికంగా ఉండటం కూడా మల్టీ జోన్-1 అధికారులపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. ఈ పోస్టులను తిరిగి క్షేత్రస్థాయి సర్కిళ్లు, డివిజన్లకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018, 2020, 2023 సంవత్సరాల్లో జరిగిన శాఖ విస్తరణల్లో కొత్త సర్కిళ్లు, డివిజన్లు ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. జిల్లా ప్రాంతాల్లోనే వాస్తవ వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నప్పటికీ అక్కడ పరిపాలనా బలోపేతం జరగలేదన్నారు. ఖమ్మం జిల్లాకు ప్రత్యేక డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలని, అలాగే 4 వేలకుపైగా పన్ను చెల్లింపుదారులు ఉన్న జిల్లాల్లో కొత్త సర్కిళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. కాళేశ్వరం జోన్ పరిధిలోని మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దాపల్లి, భూపాలపల్లి, ములుగు ప్రాంతాల పరిపాలన ప్రస్తుతం వేర్వేరు డివిజన్ల పరిధిలో కొనసాగుతోందని, దీనివల్ల సేవా సంబంధిత వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల మంచిర్యాల్ లేదా రామగుండంలో ప్రత్యేక సీటీ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని మల్టీ జోన్-1 ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్, నాన్ గజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 8 :** మంథని మండలం లోని కన్నాల గ్రామానికి చెందిన పెండెం శారదా - సత్యనారాయణ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతున్న శుభ తరుణం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా హామీ మేరకు రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ సొంత ఇంటి కల నెర వేర్చే హామీ మేరకు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ద్వారా వారి సొంత ఇంటి కల నెరవేరుతుంది ఈ సందర్భంగా కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు ఆరు హామీలలో భాగంగా పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కన్నాల గ్రామా నికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహిందర్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ సురేందర్ రెడ్డి కన్నాల ఉపసర్పంచ్ గాదే దివ్య సంజీవరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోకల మల్లేష్ కావటి సందీప్ కావటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో జాప్యం వద్దు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి 08 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వడ్లు, మక్కలను త్వరితగతిన మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండలం దూత్‌పల్లి, మొగుళ్ళపల్లి, రేగొండ మండలాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని సూచించారు. రవాణాపై స్పష్టత, ధాన్యం తరలింపునకు కేవలం లారీలపైనే ఆధారపడకుండా, తక్కువ పరిమాణంలో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా మ్యాపింగ్ చేసిన మిల్లులకు తరలించాలని ఆదేశించారు. OPMS (ఆన్‌లైన్)లో రైతుల వివరాలు నమోదు కాకపోవడం, క్రాప్ బుకింగ్‌లో వైఫల్యాలపై వ్యవసాయ శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అకాల వర్షాల సూచనల నేపథ్యంలో కల్లాల వద్ద గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, మక్కలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఊరట స్వంత ఖర్చులతో మక్కలను గోదాములకు తరలించే రైతులకు ప్రభుత్వం రవాణా ఛార్జీలు, గన్ని సంచుల ఖర్చు చెల్లిస్తుందని వెల్లడించారు. చిట్యాల మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్, మార్క్ ఫెడ్ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం మొగుళ్ళపల్లిలోని వ్యవసాయ గిడ్డంగిని, రూపిరెడ్డిపల్లిలోని సహకార సంఘ భవనాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్క్ ఫెడ్ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**-ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఏ ఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (08) :** విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల విద్యుత్ శాఖ ఎఇ సతీష్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండలం లోని గోదుర్ గ్రామం లోని 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల దృశ్య శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నాం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని, సబ్‌స్టేషన్ పరిధిలో గల తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్ గ్రామల లోని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఎఇ సుచించారు.

# రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 8 :** రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.అకాల వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో రైతులు మృతి చెందిన ప్రాంతాలను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్‌పేట్ తహసిల్దార్ దిలీప్ కుమార్, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి మరియు అధికారులతో కలిసి ఘటనా స్థలాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. లక్షెట్‌పేట్ మండలం కొత్తూరు కొనుగోలు కేంద్రంలో గోడ కూలి రైతులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. రవాణా సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదని, లారీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కొత్తూరు కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ధాన్యాన్ని నెల్కి వెంకటాపూర్ గోదాముకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అకాల వర్షాల ప్రమాదంలో మృతి చెందిన కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని, గంపలపల్లి గ్రామానికి చెందిన తండ్రి-కొడుకులు తనుగుల నాగరాజు, అభిరామ్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన నెల్మి లచ్చన్న కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ మరియు తహసిల్దార్ రోహిత్ దేశ్‌పాండేతో కలిసి పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 8 :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం చేకూరకుండా కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను కోరారు.శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని గుడి పేట, సబ్బు పల్లి, గొల్లపల్లి, పెద్దంపేట,దొనబండ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను హాజీపూర్ తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు.హాజీపూర్ మండలంలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నవద్దు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిలువ చేయాలని చెప్పారు. లారీలు, ట్రాక్టర్ల ద్వారా దాన్యం తరలించేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 12 రైస్ మిల్లులు పనిచేస్తున్నాయని, 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సుముఖ గోదాం సామర్థ్యం 35 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, 50 మంది హమాలీల ద్వారా ధాన్యాన్ని దిగుమతి చేసి నిలువ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిలువలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు . రోజుకు 15 లారీలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 12 లారీల ధాన్యం దిగుమతి అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఈ నెలలో 80శాతం కొనుగోలు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు నిబంధనల ప్రకారం తప్ప, తాలు, మట్టి గడ్డలు,



ప్రేమ లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ధ్రువీకరించుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. పూతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి వరి ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు విధానంలో హమాలీల సమస్యలు ఎత్తకుండా చూసుకోవాలని నిర్వాహకులకు చెప్పారు. అదేవిధంగా జైపూర్ మండల కేంద్రంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ గోదాము సందర్శించి ధాన్యం నిలువచేసే ప్రదేశం, అక్కడి పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు.

# రైతులు,మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 08 :** రాష్ట్రంలో రైతులు మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో కొడవటంచ గ్రామంలో జిల్లా ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ, మత్స్య, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో జరిగిన పశుసంవర్ధక చికిత్స మరియు అవగాహన శిబిరం, రైతు వారోత్సవం,రైతు వారం నీటి పారుదల శాఖ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు,పాడి పశువుల పెంపకదారులు మరియు మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటోందన్నారు. పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స, మేలు జాతి దూడల పెంపకం కోసం లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమగర్భధారణ చేయించుకోవాలని రైతులకు సూచించారు.అలాగే రైతు వారోత్సవం కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో కలుపు నివారణ,చేపల వ్యాధుల నిర్వహణ,చేపల ఉత్పత్తి పెంపు చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతు వారం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల గేట్ల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువలలో పూడిక తొలగింపు,జమ్ము, కంపచెట్ల తొలగింపు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజ్ కిష్టయ్య ,కొడవటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ,ప్రజాప్రతినిధులు,రైతులు, మత్స్యకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు పరిశీలించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మరో నెల రోజుల్లో వర్షాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, నేరెళ్ల సర్పంచ్ బాలగౌడ్, ధర్మపురి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు పాల్గొన్నారు.

## మంత్రి,ఎంపి పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 8 :** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన పాల రాజేశం ఇటీవల మరణించగా కుటుంబాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, నేరెళ్ల సర్పంచ్ బాల గౌడ్, పాల గణేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**చురకలు విలేకరి, ధర్మపురి,మే 8 :** ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద తోట శంకర్ తన తల్లి సుశీలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేశ్ తో కలిసి ప్రారంభించారు. ధర్మపురికి వచ్చే భక్తులకు, ప్రజలకు చల్లటినీరు అందించాలని సేవాభావంతో ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిపిరిశెట్టి రాజేష్,ఓజ్జల లక్ష్మణ్, వాంకుడోత్ విజయబాబు, నాయకులు జక్కు రవీందర్,పురాణపు సాంబు,గాజు సాగర్,తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కపల్లి యువకునికి ఎల్ఓసి మంజూరు


CHIEF MINISTER'S OFFICE

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామానికి చెందిన నేదూరి దేవయ్యకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 2లక్షల50వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈనెల 3 తేదీన ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు కాగా నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు బాధితులు అక్కపల్లి సర్పంచ్ మాదాసు స్రవంతి ద్వారా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎన్నే సాబేరా బేగం ధన్యవాదాలు తెలిపారు.

# పల్లెల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, మే 8 :** పల్లెల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో 20లక్షలతో గ్రామ పంచాయతీ,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం రంగు ధనుశ్రీ వంశీ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న పిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూల్ నాణ్యమైన విద్యా అంగన్వాడిలతో సాధ్యమవుతుందని తెలిపారు.మూట పెల్లి గ్రామంలో 1003 కుటుంబాల సన్న బియ్యం,700 కుటుంబాలకు ఉచిత కరెంట్ అందుతుందన్నారు.జగిత్యాల వ్యవసాయ మార్కెట్లో గత ఏడాది 1151మెట్రిక్ టన్నులు మక్కలు 487 మంది రైతుల దగ్గర కొనుగోలు చేస్తే,ఈ సీజన్ ఇప్పటి వరకు 2600 మెట్రిక్ టన్నులు మక్కలు 697 మంది రైతులు నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొక్క జొన్న,వడ్లు కొనుగోలు కు ప్రభుత్వం చిత్త శుద్ధి తో ఉందని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కి,ఎఫ్సీఐ ధాన్యం సేకరణ చేయక అన్ని రైస్ మిల్లులు ధాన్యం పూర్తిగా నిండి ఉండి కేంద్రం లారీలకు జిపిఎస్ పెట్టడం వల్ల కూడా ఆలస్యం జరుగుతుందన్నారు. మండలంలో చెక్ డ్యామ్ ల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. మహిళా సంఘాల నిర్మాణానికి నిధుల ఉన్నాయని మహిళా సమాఖ్య సభ్యులు మహిళలు ప్రమాద వశాత్తూ మరణిస్తే 10 లక్షలు,సహజ మరణం 2 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ సంగెం కీర్తన రమేష్,ఉప రాజ్ కుమార్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ,ఎమ్మెర్వో నాగార్జున ,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, సర్పంచుల ఫోరమ్ బెజ్జంకి మోహన్, సురేందర్ నాయక్,ఏఈ ప్రసాద్,మాజీ సర్పంచ్ తిరుపతి,నాయకులు రాజేశం ఆరే శ్రీనివాస్ పవన్ హనుమాన్ రెడ్డి ,దామోదర్, వేణు, రాజేందర్ రెడ్డి ,రఘు , నాసిర్ , జలంధర్ రెడ్డి,గ్రామస్తులు,మహిళలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం తనిఖీ



**-భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 8 :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ దరూర్ క్యాంపులోని ఈవీఎం లను భద్రపరిచిన గోదాంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని, గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని,నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, కలెక్టరేట్ కిషన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు నీడ కల్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 8 :** నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి గూడు ఏర్పాటుచేసి నీడనిచ్చిన మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు,మాజీ సర్పంచ్ బుచ్చయ్య పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు.శుక్రవారం రామగిరి మండలంలోని బుధవారపేట గ్రామపంచాయతీకి చెందిన పెంద్రు వసంత వల్ల అన్న సత్తి రెడ్డి నిరుపేద కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం జరిగింది.అయితే ఆ కుటుంబానికి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో వారి పరిస్థితిని గుర్తించిన మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ స్వయంగా ముందుండి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయించారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షలు మాత్రమే అందజేస్తుండగా, అదనంగా స్వంత నిధులు వెచ్చించి ఆ నిరుపేద కుటుంబానికి పూర్తి స్థాయిలో ఇల్లు నిర్మించి ఈరోజు చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ మరియు ఉపసర్పంచ్ బుద్ధర్తి విజయ,బావు కత్తరలేశ,జిల్లాల గట్టయ్య మరియు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల రాస్తారోకో...!



**- మొక్కజోన్న కొనుగోళ్లలో జాప్యం ఎందుకు**
**- నిర్వాహకులను తొలగించాలని నిరసన**
**- మార్కుఫెడ్ డియం,ఆర్ డి ఓ రావాలని రైతుల డిమాండ్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (08) :** అరుగాల శ్రమించి పండించిన పంటల విక్రయం చెసుకోనెందుకు నాన ఇక్కట్లు పడల్సి వస్తుందని,అకాల వర్షం ముచ్చుకు రావటం తో రైతులు అవేదన వ్యక్తం చేస్తు నిరసనకు దిగారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో శుక్రవారం రైతు ఐక్య వేదిక అధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ జాతీయ రహదారి ముందు రైతులు అదిక సంఖ్యలో నిరసనకు దిగారు. కోనుగోల్లలో జాప్యం తగదన్నారు. మెక్కజోన్న ఎక్కడికక్కడ కుప్పలు పెరుకుపోతున్న నిర్వహకులకు సోయి లేదన్నారు. గతం లో రైతుల కల్లలో కోనుల్లు జరిగాయని,తుకం వేసెందూకు డబ్బులు, తాయిలాలు అందిచే వారివే తుకం వేస్తున్నారని,తుకం 52 కిలోలు జోకటం జరుగుతుందని,సంచికీ రుపాయలు 6 అదనంగా వసులు చెస్తున్నరని, మార్కుఫెడ్ డియం,మెట్ పల్లి ఆర్ డి ఓ రావలని కోనుల్లు సక్రమంగా ,వేగవతం గా జరపాలని నిరసన చెస్తు రాస్తారోకో చెప్పటారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ మార్కుఫెడ్ డియం తొ రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి తో మాట్లాడారు. కోనుల్లు వేగం చేయటం తోపాటు ప్రవేటు వ్యక్తి రాజేంధర్ ను తోలగిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, సర్పంచ్ బద్దం గోఫి, సహకారసంఘ చైర్మన్ జిల్లాల పవన్ ,మాజీ మండల కోఫ్షన్ ఎలేటీ చిన్నరెడ్డి,నాయకులు జెడి సుమన్ ,చింతకుంట శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ టి లైన్ విద్యుత్ షాక్‌తో
# హెల్పర్ లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు

**-చికిత్స కోసం ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 08 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి జ్ఞానదీప్ హైస్కూల్ సమీపంలో శుక్రవారం 4:30గంటల ప్రాంతంలో ఎల్టీ లైన్ విద్యుత్ షాక్ తగిలి హెల్ప్ ద్యాప లక్ష్మణ్‌కు గాయాలయ్యాయి.దీంతో లక్ష్మణ్ కుడి భుజంకు బలంగా తగలడంతో ఆయనను ఎన్పీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.జ్ఞానదీప్ హైస్కూల్ వద్ద గ్రామపంచాయతీ వారు పెంచిన చెట్ల కొమ్మలు ఎల్టిలైన్ తో పాటు హెచ్టి విద్యుత్ లైన్ కు తగిలి విద్యుత్తు షాక్ తగలడంతో చెట్ల కొమ్మలను తొలగిస్తున్న హెల్పర్ ద్యాప లక్ష్మణ్ కు విద్యుత్ షాక్ తగిలి నేలపై పడిపోయాడు దీంతో ఆయన కుడి భుజానికి బలమైన గాయాలు అయ్యాయి, ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే ఆయనను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు, అక్కడ డాక్టర్లు చికిత్స చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మన్ ను విద్యుత్ సిబ్బంది పలువురు పరామర్శించారు.



## రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి సారించాలి : అదనపు కలెక్టర్ శ్రీరాములు



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల,మే 8 :** గ్రామీణ ప్రాంత రైతులు సహజ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీరాములు అన్నారు. శుక్రవారం కాసిపేట మండలం మల్కేపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సన్న బియ్యం వరి రకాల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మహేష్ మాట్లాడుతూ సాద్వి రైతులకు యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. యూరియాను సమతుల్యంగా అవసరానికి అనుగుణంగా పంటలకు వాడాలని సూచించారు. ఆర్ఎన్ఆర్ 15048, కె ఎన్ ఎం 1638, బీపీటీ 5204, వరంగల్ 44, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి సన్న బియ్యం వరి రకాల సాగును రైతులు చేపట్టాలని కోరారు. పంటల క్రాప్ డైవర్సిఫికేషన్ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్, గ్రామ సర్పంచు రఘుపతి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.